నేటి దినపత్రిక
18వ వసంతం
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శుక్రవారం,21 మార్చి 2025 8 పేజీలు

# తానా సభలకు కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మకు ఆహ్వానం



**ఢిల్లీ/ భీమవరం,సూర్యబ్యూరో :** అమెరికాలో మిచ్‌గన్‌లో జూలై 3వతేదీ నుంచి 5వతేదీవరకు నిర్వహించే తానా సభలకు కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ను తానా అసోసియేషన్ చైర్మన్ గంగాధర్ నాదెళ్ల కార్యవర్గం సభ్యులు ఢిల్లీలో కలసి ఆహ్వానించారు. కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ ఈసందర్భంగా తానా అసోసియేషన్‌సభ్యులతో.సమావేశమై తానా నిర్వహిస్తున్న కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. తానా అసోసియేషన్‌ను శ్రీనివాస వర్మ అభినందించారు. కేంద్ర మంత్రి వర్మతో సమావేశమైన వారిలో తానా కాన్ఫరెన్స్ డైరెక్టర్ సునీల్ పాంత్రా, తానా మాజీ అధ్యక్షుడు కోమటి జయరాం, ఎన్.ఆర్.ఐలు చెందు,శశి బిజెపి ఎపి మీడియా ఇంఛార్జి పాతూరి నాగభూషణం తదితరులు ఉన్నారు.

## యువత డ్రగ్స్‌కి

# బానిస కావద్దు

**ప్రతి విద్యాసంస్థలో ఈగిల్ క్లబ్బులు ఏర్పాటు..డ్రగ్స్ నివారణ సహాయం కొరకు టోల్ ఫ్రీ నెం..1972**

**నార్కోటిక్ కో-ఆర్డినేషన్ సమావేశంలో కలెక్టర్ కె.వెట్రిసెల్వి,ఎస్పీ కె.పి.ఎస్. కిషోర్**







**ఏలూరు,మేజర్‌న్యూస్ :** మత్తుపదార్థాల నివారణే లక్ష్యంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు. గురువారం ఏలూరు కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో నార్కోటిక్ కో-ఆర్డినేషన్ సమావేశంలో ఎస్పీ కెపిఎస్ కిషోర్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధికారి కె.రత్నప్రసాద్‌తో కలిసి జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పాల్గొన్నారు.డ్రగ్స్ నివారణ, సహాయం కొరకు టోల్‌ఫ్రీ నెం..1972 విస్తృత ప్రచారానికి సంబంధించి ప్రచురించిన స్టిక్కర్లను, కరపత్రాలను, ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గంజాయి నిర్మూలనకు వచ్చే విద్యా సంవత్సరం నాటికి యాంటీనార్కోటిక్ టాస్క్ ఫోర్స్(ఈగిల్ క్లబ్బులు) అన్ని విద్యా సంస్థల్లో ఏర్పాటు చేయాలన్నారు. ఒక ఉపాధ్యాయుని కో-ఆర్డినేటర్‌గా,మంచి ఉత్సాహంచూపే పిల్లలను క్లబ్‌సభ్యులుగా నియమించాలని సూచించారు.ప్రతి విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు విస్తృతం చేయాలన్నారు.డ్రగ్స్‌నివారణ, ఫిర్యాదులు చేసేందుకు, సహాయం కొరకు నెం..1972 టోల్ ఫ్రీ నెంబరుకు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు.డివిజన్, మండలస్థాయిలోగంజాయి,డ్రగ్స్ నియంత్రణకు నిర్వహించే కార్యక్రమాల వివరాలను

తరువాయి 2లో..

# ఐదేళ్లలో రూ.1,641కోట్లు శ్రీనిధి నిధులు వినియోగం..

**ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు బదులిచ్చిన కేంద్రమంత్రి**



**ఢిల్లీ/ ఏలూరు, సూర్యబ్యూరో :** గత ఐదేళ్లలో సెల్ఫ్ రిలయంట్ ఇండియా ఫండ్ (శ్రీనిధి)కి విడుదల చేసిన నిధులు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల పరిధి విస్తరణపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ సహాయ మంత్రి సుశ్రీ శోభ కరంద్లాజే గురువారం లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు.ఆత్మనిర్భర్ భారత్ ప్యాకేజీలో భాగంగా సూక్ష్మ చిన్న, మధ్య తరహాపరిశ్రమలకోసం రూ.50 వేల కోట్ల ఈక్విటీ ఇన్ఫ్యూషన్ 2020లో ప్రకటించబడిందని, ఈ ఫండ్ కింద కేంద్ర ప్రభుత్వం నుండి రూ.10 వేల కోట్లు, ప్రైవేట్ ఈక్విటీ వెంచర్ క్యాపిటల్ ఫండ్స్ ద్వారా రూ.40 వేల కోట్లు ఉందని, అమలుకు సంబంధించి ఎలాంటి సర్వే చేపట్టలేదని కేంద్ర మంత్రి తెలిపారు.శ్రీనిధి కింద ఆంధ్రప్రదేశ్ లో మూడు కంపెనీలు ఉన్నాయని, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన పథకం కావడం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి నిధులు విడుదల కావని, 2025 ఫిబ్రవరి 28 నాటికి 577 సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమలకు రూ.10,979 కోట్లు ఆర్థిక సాయం అందించగా, రూ.1,722 కోట్లను కేంద్ర ప్రభుత్వం ఎన్‌ఎస్‌ఐసి వెంచర్ క్యాపిటల్ ఫండ్ లిమిటెడ్ కి విడుదల చేయగా రూ.1,641.90 కోట్లు వినియోగించినట్లు కేంద్రమంత్రి బదులిచ్చారు.

# సామాన్యులు క్యాన్సర్ బారిన పడకుండా కాపాడండి

**- అసెంబ్లీలో గళమెత్తిన విప్ బొలిశెట్టి శ్రీనివాస్**



**అమరావతి/తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** కల్తీ పదార్థాల నుండి సామాన్య ప్రజలను రక్షించి క్యాన్సర్ బారిన పడకుండా రక్షించండి అధ్యక్ష అంటూ అసెంబ్లీలో సుదీర్ఘంగా మాట్లాడిన ప్రభుత్వ విప్ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్. పాలల్లో, మాంసంలో ఆహార పదార్థాలలో కల్తీ ఏ విధంగా జరుగుతుందో దానిని నివారించవలసిన అధికారుల అలసత్వం ఏ పాటిదో అసెంబ్లీ వేదికగా బొలిసెట్టి శ్రీనివాస్ తనగళాన్ని వినిపించాడు. స్వపక్షంలోనే ఉంటూ సమస్యలపై దృష్టి సారించాలని విన్నవించిన ప్రార్ధనుసైతం స్పీకర్ అయ్యన్న పాత్రుడు, మంత్రులు శాసనసభ్యులు అభినందించారు. పాలల్లో యూరియా,నూనె ఎలాకల్తీ జరుగుతుంది,మాంసంలో గొడ్డుమాంసం కలపడం, చెపలకు మాంస వ్యర్థాలను పెట్టడం,తోపుడుబండ్లలో కల్తీ ఆహారాన్ని అందించడంపై ఫుడ్ సేఫ్టీ అధికారులు స్పందించాలని కోరారు. జిల్లాకి ఒక్కరే ఫుడ్ సేఫ్టీ అధికారులు ఉండడం సమంజసం కాదనివారి సంఖ్యను పెంచి క్యాన్సర్ రాకముందే ఇటువంటి ఆహార పదార్థాలను దూరం

తరువాయి 2లో..

## సి.ఎం.ఇచ్చిన హామీ అమలుకై

# పరుగులు పెట్టిన అధికారులు

**ఫోటో ఆధారంగా రెవెన్యూ, పోలీస్ సిబ్బంది బాధితురాలని వెతికి జిల్లా కలెక్టర్ నాగరాణి చొరవతో రూ.1లక్ష చెక్కు అందించిన వైనం..**

**ముఖ్యమంత్రి దయార్ద్ర హృదయానికి కృతజ్ఞతలు తెలిపిన బాధిత మహిళ**





**భీమవరం,మేజర్‌న్యూస్ :**పశ్చిమగోదావరి జిల్లా తణుకు పట్టణంలో మార్చి 15న స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును సభ అనంతరం ప్రధానంగా తణుకు మండలం దువ్వ గ్రామానికి చెందిన నందివాడ ఏసమ్మ ఆమె కుమారుడుతో కలిసి కొడుకు వాస్తవ పరిస్థితిని చూపిస్తూ,నా కుమారుడు మానసిక వికలాంగత్వంతో సరిగ్గా నడవలేని, మాట్లాడలేని, ఏ విషయం తెలియ చెప్పలేని పరిస్థితిలో ఉన్నాడని,

తరువాయి 2లో..

# ఆరోగ్యకరమైన నోరు = ఆరోగ్యకరమైన జీవితం - డా.అడ్డాల



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక రమణయ్యపేటలోని ఆంగన్‌వాడి కేంద్రంలోని పిల్లలకు వారి తల్లిదండ్రులకు కాకినాడ ఐడిఎ సభ్యుల ఆధ్వర్యాన ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం సందర్భంగా టూత్ పేస్ట్‌లు, బ్రష్‌లు, పౌష్టికాహార పేకెట్లు అందచేశారు. ఈ సందర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా. అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ" ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం అనేది ప్రతి సంవత్సరం మార్చి 20 వ తేదీన నోటి పరిశుభ్రత, దాని ప్రాముఖ్యత మరియు నోటి వ్యాధులకు దోహదపడే అంశాల గురించి అవగాహన పెంచడానికి నిర్వహించబడే ఒక ప్రపంచ ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం అని అన్నారు. ఈ సంవత్సరం, ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం యొక్క థీమ్ " సంతోష కరమైన నోరు... సంతోషకరమైన శరీరం "అని, ఈ థీమ్ మానసిక ఆరోగ్యం మరియు దంత ఆరోగ్యం మధ్య సంబంధాన్ని నొక్కి చెబుతుందని అన్నారు. ఆపిల్, క్యారెట్లు మరియు సెలెరీ వంటి కరకరలాడే పండ్లు మరియు కూరగాయలు దంతాలను సహజంగా శుభ్రం చేయడానికి సహాయపడతాయనిబీ జున్ను మరియు పెరుగు వంటి పాల ఉత్పత్తులు ఎనామిల్‌ను బలోపేతం చేస్తాయని, బ్యాక్టీరియాకు ఇంధనం ఇచ్చే మరియు కావిటీలకు దారితీసే చక్కెర ఆహారాలు మరియు పానీయాలను తగ్గించాలని కోరారు.

ధూమపానం మీ దంతాలను మరక చేయడమే కాకుండా చిగుళ్ల వ్యాధి మరియు నోటి క్యాన్సర్ ప్రమాదాన్ని కూడా పెంచుతుందని,అధికంగా మద్యం సేవించడం వల్ల మీ నోరు ఎండిపోతుందని, దీనివల్ల బ్యాక్టీరియా వృద్ధి చెందడం సులభం అవుతుందని,. ధూమపానం మానేయడం లేదా తగ్గించడం వల్ల మీ నోటి ఆరోగ్యం గణనీయంగా మెరుగుపడుతుందని అన్నారు. ఎంత అలసిపోయినా సరే, పడుకునే ముందు బ్రష్ చేసుకోవడం మరవకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో డా.శ్రీవల్లి, డా.యేరూష, డా.సి రాజ్, చిన్న పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పలువురికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్





**జగ్గంపేట,మేజర్‌న్యూస్:**స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో గురువారం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ పలువురికి సిఎం సహాయనిధి చెక్కులను అందజే శారు. అనారోగ్యంతో బాధపడుతూ, వైద్యానికి ఆర్థికస్తోమత లేని బాధితులు సాయంకోసంఅర్థించగా, స్థానిక ఎమ్మెల్యే, జ్యోతుల నెహ్రూ సిఫార్సులతో తున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి సాయం మంజూరైంది. అందజేశారు. 9 నెలల కూటమి ప్రభుత్వం కాలంలో నియోజకవర్గంలోని అనేక మందికి సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు మంజూరులో జ్యోతుల నెహ్రూ కృషి చేశారు అని నవీన్ అన్నారు. ఈ మేరకు జగ్గంపేట నియోజకవర్గం లోని జగ్గంపేట మండలం మల్లి శాల గ్రామానికి చెందిన వనం దుర్గాప్రసాద్‌కి 50వేల రూపాయలు, చీర నాగేశ్వరరావుకి 61049, సిరిపురం వీరవేణికి 37551 చెక్కులను బాధితులకు అందించారు. గండేపల్లి మండలం బొర్రంపాలెం గ్రామానికి చెందిన మంగిన ఉమామహేశ్వరరావు వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం సమకూర్చిన 4లక్షల 30000 రూపాయలు ఎల్ వో సి లెటర్ జ్యోతుల నవీన్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ, ఆరోగ్యం దేశాభివృద్ధికి మూలమని, ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి సాయం ఆశాజ్యోతి కావాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికీ ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

కార్యక్రమంలో పైడిపాల సూరిబాబు, ముంద్రు ఎర్రబాబు, సర్వసిద్ధి లక్ష్మణరావు, సింగర మ్మ అమ్మవారి దేవస్థానం చైర్మన్ తొట్టిపూడి నాగేశ్వరరావు, కనవ రెడ్డి రామకృష్ణ, గండేపల్లి మాజీ జడ్పీటిసి ఎర్రంశెట్టి వెంకటలక్ష్మి బాబ్జి, పల్లపు సుబ్బారావు, సియాధుల పెద్దకాపు, గుమ్మల్ల అనంతలక్ష్మి, తొగర యేసు తదితరులు పాల్గొన్నారు.

# సి.ఎం.ఇచ్చిన హామీ అమలుకై పరుగులు పెట్టిన అధికారులు

మొదటిపేజి తరువాయి

17 సంవత్సరాలుగా బిడ్డను సాకడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని, 14 సంవత్సరాల క్రితమే భర్తను కూడా కోల్పోయానని ముఖ్యమంత్రి వద్ద భోరున విలపిస్తూ కన్నీటి పర్యంతమైంది. కనీసం వికలాంగుల పెన్షన్ అయినా మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని నోటి మాటగా మాత్రమే కోరడం జరిగింది. సీఎం చర్యలు తీసుకుంటాను అని ఆమెకు బదులు ఇవ్వడం, సభ ముగిసిపోవడంతో అందరూ వెళ్లిపోవడం జరిగింది. ఆమె ఎదుర్కొంటున్న ప్రత్యేక పరిస్థితులను గమనించిన రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ ను ఆదేశిస్తూ ఒక లక్ష రూపాయలు వారి బిడ్డ పేరున డిపాజిట్ చేసేందుకు సీఎంఆర్‌ఎఫ్ నిధులు నుండి మంజూరు చేయాలని ఆదేశించడం జరిగింది. సదరు మహిళ ఏ విధమైన దరఖాస్తు అంద చేయకపోవడంతో ఆమె వివరాలు ఏమీ లేక,ఆమెఫోటో ఆధారంగా ఆచూకీ తెలుసుకోవడానికి పోలీస్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది రెండు రోజులు చుట్టుపక్కల గ్రామాలన్నీ జల్లెడ పట్టి ఎట్టకేలకు సదన మహిళ ఆచూకీ కనుగొనడం జరిగింది.

ఆమెకు, ఆమె బిడ్డకు సహాయకంగా విఆర్‌ఏను జత చేసి భీమవరం కలెక్టరేట్ కు తీసుకొచ్చి ఒక లక్ష రూపాయల చెక్కును గురువారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా అందజేసి, చెక్కను డిపాజిట్ చేసి పాస్‌బుక్‌ను అందజేయడానికి చర్యలు తీసుకోవాల్సిందిగా తహసిల్దార్ ను ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా బాధిత మహిళ నందివాడ ఏసమ్మ మాట్లాడుతూ నాకు ఇద్దరు పిల్లలు అని నా భర్త 2011లో కామెర్లు కారణంగా చనిపోయారని అప్పటినుండి ఇళ్లల్లో పని చేసుకుంటూ దివ్యంగుడైన నా కుమారుడితో జీవిస్తున్నానని, నాకు వితంతు పెన్షన్ గాని, నా కుమారునికి వికలాంగ పెన్షన్ గాని మంజూరు కాలేదని, నివాసానికి ఇల్లు కూడా లేదని జిల్లా కలెక్టర్ వద్ద ఆవేదన వ్యక్తం చేయగా పెన్షన్ మంజూరుకు ప్రాధాన్యతనిస్తూ చర్యలు తీసుకుంటామని, ఇళ్ల స్థలం కేటాయించి గృహ నిర్మాణం చేయడానికి కూడా చర్యలు తీసుకుంటామని తెలుపుతూ తహసిల్దార్ ను ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా నందివాడ ఏసమ్మ మాట్లాడుతూ సీఎం దయార్ద్ర హృదయంతో చేసిన సహాయం ఎన్నటికీ మరువలేనిదని, ఇంత మొత్తం నేను చూసింది కూడా లేదని, నేను కేవలం నా కుమారుడి పెన్షన్ మంజూరు కోసం మాత్రమే ముఖ్యమంత్రికి విన్నవించడం జరిగిందని, ఒక లక్ష రూపాయలు కూడా అందజేయడం నా జీవితంలో ఊహించలేనిదని, నా కుమారుడిని ఎలా సాకాలో, నేను లేని రోజున నా కుమారుని పరిస్థితి ఏమిటో అని ఎల్లప్పుడూ మదన పడుతూ ఉండేదాన్ని అని, నేటితో నా భారం అంతా ముఖ్యమంత్రి చేసిన సహాయంతో తొలగిపోయిందని చాలా సంతోషాన్ని, కృతజ్ఞతలను వ్యక్తం చేశారు. చెక్కును అందజేస్తున్న సందర్భంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్‌ఓ మొగిలి వెంకటేశ్వర్లు, తాడేపల్లిగూడెం ఆర్డీవో కతిబ్ కౌసర్ భానో, తణుకు తహసిల్దార్ డివివిఎస్ అశోక్ వర్మ, వీఆర్‌ఏ వున్నారు.

# యువత డ్రగ్స్‌కి బానిస కావద్దు

మొదటిపేజి తరువాయి

సంబంధిత ఆర్డిఓ, తహశీల్దార్లు సమాచారం అందించాలన్నారు. సమావేశంలో డి-అడిక్షన్, నిషాముక్తి భారత్ అభియాన్, డి-అడిక్షన్ సెంటర్ల నిర్వహణలపై కూడా సమీక్షించారు. జిల్లా ఎస్పీ కె.పి.ఎస్. కిషోర్ మాట్లాడుతూ విద్యాసంస్థల్లో ఏర్పాటు చేసే ఈగిల్ క్లబ్బుల అన్నింటికి కలిపి వాట్సాప్ గ్రూపును ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాలకు సమీపంలో ఉండే బడ్డీల్లో సిగిరెట్లు, తదితరాల అమ్మకాలను గుర్తించిన, మద్యం సేవించి పబ్లిక్ ప్రదేశాల్లో ప్రజా భద్రతకు భంగం కలిగిస్తే వెంటనే సమాచారం అందించాలన్నారు. ప్రజా భద్రతను దృష్టిలో పెట్టుకుని పాఠశాలకు 100 మీటర్ల పరిధిలో ఏవైనా మద్యం దుకాణాలు ఉంటే సమాచారం అందించాలన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్న ప్రసాద్ మాట్లాడుతూ జాతీయ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు జిల్లాలో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో డ్రగ్స్ నియంత్రణపై విద్యా సంస్థలతోపాటు పలు ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మాదకద్రవ్య దుర్వినియోగ బాధితులకు చట్టపరమైన సేవలు, మాదకద్రవ్య ముప్పు నిర్మూలనకు సంబంధించి త్వరలో ముసాయిదా వెలువడనున్నదని తెలిపారు. సమావేశంలో ఎక్సైజ్ డిప్యూటీ కమీషనరు బి. శ్రీలత, డిఎఫ్ఓ శుభమ్, జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, ఎక్సైజ్ అసిస్టెంట్ కమీషనరు కె.వి.ఎన్. ప్రభుకుమార్, జిల్లా మద్య నిషేద అబార్కి అధికారి ఎ. ఆవులయ్య, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పాండురంగారావు, ఏలూరు ఆర్డిఓ అచ్యుత్ అంబరీష్, జెడ్పి సిఇఓ భీమేశ్వరరావు, డిఇఓ వెంకటలక్ష్మమ్మ, డిఐఇవో ప్రభాకరరావు, ఆర్ఐఓ యోహాన్, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ అధికారి రామ్ కుమార్, కమిటీ సభ్యులు మల్లిపూడి కనకదుర్గాదేవి పాల్గొన్నారు.

# సామాన్యులు క్యాన్సర్ బారిన పడకుండా కాపాడండి

మొదటిపేజి తరువాయి

చేయాలని విన్నవించారు. చైనా బ్యాన్ చేసిన టేస్టింగ్ సాల్ట్ ను భారతదేశంలో విచ్చలవిడిగా అమ్ముతున్నారు. వినియోగిస్తున్నారని వాపోయారు. క్యాన్సర్ బారిన పడిన వారికి మనం ఆర్థిక సాయం చేయడం కంటే వారు ఆ పరిస్థితికి రాకముందే తగు జాగ్రత్తలు ప్రభుత్వం తీసుకోవాలని అసెంబ్లీలో బొలిశెట్టి తన ఆవేదనను వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు మిగిలిన మంత్రులు సమాజానికి ఉపకరించే ఒక సమస్యను సభ దృష్టికి తెచ్చిన తీరును అభినందించారు.

# జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యా విజ్ఞాన విహారయాత్ర

**అమలాపురం, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యా విజ్ఞాన విహారయాత్ర నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం భాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యా విజ్ఞాన విహార యాత్రను ఈనెల 21వ తేదీ కలెక్టరేట్ ప్రాంగణం నుండి గౌరవ జిల్లా కలెక్టర్, మరియు జిల్లా జాయింట్ కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా రెవెన్యూ అధికారి సమక్షంలో బస్సుల యాత్రను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ విహారయాత్రలో 131 మంది విద్యార్థులు, 20 మంది ఉపాధ్యాయులు పాల్గొంటున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంపొందించేందుకు ఈ యాత్రను రూపొందించారన్నారు. ఈ యాత్రలో భాగంగా విద్యార్థులు తిరుపతిలోని ఐఐటీ తిరుపతి, రీజినల్ సైన్స్ సెంటర్, తిరుపతి జూలాజికల్ గార్డెన్, చంద్రగిరి కోట వంటి ప్రముఖ విద్యా, శాస్త్ర, సాంస్కృతిక ప్రదేశాలను సందర్శించనున్నారన్నారు. అనంతరం జిల్లాలోని కోరింగ అభయారణ్యాన్ని పరిశీలించనున్నారన్నారు. ఈ విజ్ఞాన యాత్ర విద్యార్థులకు శాస్త్రీయ అవగాహన, ప్రకృతి పరిరక్షణ ప్రాముఖ్యతను టెక్నాలజీ అభివృద్ధి వంటి అంశాలపై సంపూర్ణమైన అవగాహన పెంపొందించేలా రూపొందించబడిందన్నారు. ఈనెల 21న ప్రారంభమైన ఈ యాత్ర, ఈనెల 23న విజయవంతంగా ముగియనున్నదని తెలిపారు. ఈ విజ్ఞాన యాత్రను విజయవంతం చేయాలని డీఈవో ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# నర్సాపురం చేరుకున్న సిఐఎస్‌ఎఫ్ సైకిల్ ర్యాలీ




స్వాగతం పలికిన జనసేన నేతలు బొమ్మిడి సునీల్, పోలిశెట్టి శ్రీనివాస్

నరసాపురం,మేజర్‌న్యూస్:భారత దేశంలో అత్యున్నత ప్రమాణాలతో కూడిన భద్రత అందిస్తున్న పారా మిలిటరీ దళం (సీఐఎస్‌ఎఫ్) ఏర్పడి 55ఏళ్లు పూర్తి చేసుకున్నసందర్భంగా 'సురక్షిత తీరం,సమృద్ధి భారత్' పేరుతో జవానులు దేశ వ్యాప్తంగా సైకిల్ ర్యాలీ ప్రారంభించారు.ఈనెల 7న పశ్చిమ బెంగాల్ రాష్ట్రం బఖాళీలో ప్రారంభించిన ర్యాలీ సోంపేట, శ్రీకాకుళం, విశాఖపట్నం,అన్నవరం,అమలాపురం మీదుగా గురువారం నర్సాపురం చేరుకుంది. ఈ ర్యాలీలో 60 మంది పాల్గొన్నారు. ఈ నెల 15న ఆంధ్రప్రదేశకు చేరుకుంది.ఈ సందర్భంగా ఓఎన్జీసీ కార్యాలయం వద్ద సైకిల్ బృందానికి నరసాపురంలోని ఓఎన్జీసీకి చెందిన సీఐఎస్‌ఎఫ్ సభ్యులు ఘన స్వాగ తం పలికారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి జనసేన నాయకులు బొమ్మిడి సునీల్, పోలి శెట్టి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఐఎస్ఎఫ్ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం సాహస ప్రక్రియగా అభివర్ణించారు. దేశ భద్రతలో సీఐ ఎస్‌ఎఫ్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. సముద్ర తీర ప్రాంతం వెంబడి ఆరు వేల కిలోమీ టర్లు సైకిల్ యాత్ర చేపట్టడమే కాకుండా తీర ప్రాంత ప్రజలకు సంఘ వ్యతిరేక కార్యకలాపా లకు పాల్పడకుండా అవగాహన కల్పించడం అభినందనీయం అన్నారు. సైకిల్ యాత్ర చేపట్టి జల మార్గం ద్వారా జరిగే సంఘ వ్యతిరేక కార్యకలాపాలపై ప్రజలకు అవ గహన కల్పించడం ఆనందదాయకమన్నారు. నర్సాపురం ఏరియా ఓఎన్జీజీఎస్ సీఐఎస్‌ఎఫ్ విభాగం అసిస్టెంట్ కమాండర్ ఎస్ కె సట్ పతి మాట్లాడుతూ సీఐఎస్‌ఎఫ్ నిర్వహించే కార్యకలా పాలను వివరించారు. సుమారు 2 లక్షలకు పైగా సీఐఎస్‌ఎఫ్ సిబ్బంది 1969 నుండి దేశం నలుమూలలా అంతర్గత పరిరక్షణలో ప్రముఖ పాత్ర వహిస్తున్నట్లు తెలిపారు. దేశం మొత్తంలో 25 రాష్ట్రాలలో 358 పైగా యూనిట్లలో అను నిత్యం కోట్ల మంది ప్రజల సురక్షిత ప్రయాణా లకు, లక్షల కోట్ల ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తుల పరిర క్షణకు, శాంతి భద్రతలలో ముఖ్య భూమిక పోషి స్తున్నట్లు చెప్పారు. 56వ సంవత్సరం లో అడుగు పెట్టిన సీఐఎస్‌ఎఫ్ ఈ నెల 7న పశ్చిమ బెంగాల్ లోని బఖాలి నుంచి ర్యాలీ చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓఎన్ ఎస్ నర్సాపురం ఏరియా సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ ఎన్ శ్రీనివాస రావు, సిబ్బంది, మున్సిపల్ కమిషనర్ యం అంజయ్య, వలవల నాని, గంట కృష్ణ, పోశెట్టి నలిని, పోలిశెట్టి సాంబ పాల్గొని ర్యాలీలో పాల్గొన్న సిఐఎస్‌ఎఫ్ సిబ్బందిని అభినందించారు.

# హ్యాండీక్రాఫ్ట్స్ ఎక్స్పోను వినియోగించుకోండి .. సర్పంచ్ భారతి



నరసాపురం రూరల్, మేజర్ న్యూస్: మండలంలోని రుస్తుం బాధ పంచాయతీలో గల ఇంటర్నేషనల్ లేస్ ట్రేడ్ సెంటర్లో శుక్రవారం నుండి జరిగే హస్తకళల ఎక్స్పోను వినియోగించుకోవాలని గ్రామ సర్పంచ్ బందెల భారతి అన్నారు. దేశంలోని ప్రసిద్ధి చెందిన వివిధ రకాల ఉత్పత్తులు ప్రదర్శనతో పాటు అమ్మకాలు నిర్వహిస్తారని ఆమె తెలిపారు. ఈనెల 25 వరకు ఉదయం 11 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు కొనసాగుతుందన్నారు. లేస్ అల్లికలతో పాటు వివిధ రకాల చేతి ఉత్పత్తులు, గృహపకరణాలు ప్రదర్శనలో ఉంచుతారని, దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన 70 మంది ప్రతినిధులు తమ ఉత్పత్తులను ప్రదర్శిస్తారన్నారు. పంజాబ్, గుజరాత్, తెలంగాణ, హర్యానా, జమ్మూ కాశ్మీర్ తదితర రాష్ట్రాలలో తయారుచేసే వివిధ రకాల వస్తువులను ఈ ప్రదర్శనలో అమ్ముతారు అన్నారు. కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, స్థానిక ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ తదితరులు అతిథులుగా పాల్గొంటారన్నారు. ఈ ప్రదర్శనలో పాల్గొని దేశంలోని అనేక రకాల చేతి అల్లికలను చూడటంతో పాటు కొనుగోలు చేసుకోవచ్చని అన్నారు. ఇటువంటి అవకాశం తరచుగా వస్తుందని, కేంద్ర హస్తకళల శాఖ ఆధ్వర్యంలో రుస్తుం బాధ పంచాయతీ పరిధిలోని ఐ ఎల్ టి సి లో నిర్వహించటం సంతోషించితగ్గ విషయం అని సర్పంచ్ భారతి అన్నారు.

# ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

అమరావతి/ఏలూరు,మేజర్‌న్యూస్ : వెలగపూడి సెక్రటేరియట్‌లో ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్‌ని కలిసి రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యాయ,పెన్షనర్లు,కాంట్రాక్టు,ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. జెఏసి నాయకత్వంతో కలిసి మెమోరాండం ఇచ్చి,ఇరిగేషన్ ఎన్‌జిఒ డైరీని అందజేసిన రాష్ట్ర ఇరిగేషన్ ఎన్‌జిఒ అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్,జెఏసి నాయకులు ఆర్ఎస్ హరనాథ్,నెరుసు రామారావు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ మీటర్ రీడర్లకు విద్యుత్ శాఖలోనే ఉపాధి కల్పించాలి




ఏలూరు,మేజర్ న్యూస్ : రాష్ట్రంలో విద్యుత్ మీటర్ రీడర్ల కు విద్యుత్ శాఖ లోనే ప్రత్యామ్నాయంగా ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఏలూరు విద్యుత్ శాఖ ఎస్ ఈ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ అనుబంధ ఏపీ విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. అనంతరం యూనియన్ నాయకులు ఎస్ ఈ కి విజ్ఞాపన పత్రం అందజేశారు. ఏపీ విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ రాష్ట్ర పిలుపులో భాగంగా జిల్లా యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ఏలూరులో విద్యుత్ మీటర్ రీడర్లు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటియుసి ఏలూరు జిల్లా అధ్యక్షులు ఆర్ శ్రీనివాస్ డాంగే, జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వర రావు, విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా కోశాధికారి కే మల్లేశ్వరరావు మాట్లాడారు. 2024 ఫిబ్రవరి మాసంలో విద్యుత్ శాఖ సీఎండి రాష్ట్ర నాయకులతో చేసుకున్న లిఖితపూర్వక ఒప్పందంలోని హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్స్ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా 4500 మంది విద్యుత్ మీటర్ రీడర్స్ ఉపాధి కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ మీటర్ రీడర్స్ ను వాళ్ల విద్యా అర్హత ను బట్టి విద్యుత్ శాఖలోనే ఉపాధి కల్పించాలని కోరారు. మీటర్ రీడర్స్ కు ప్రతినెల వేతనాలు చెల్లించుటకు ఎస్క్రో ఎకౌంట్ ని తక్షణమే ప్రారంభించాలని వారు ఎస్ ఈకీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శులు జి దుర్గారావు, డి శంకర అప్పారావు ఏఐటియు సి జిల్లా సహాయ కార్యదర్శి ఏ అప్పలరాజు,విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ నాయకులు కే శ్రీధర్,వి నారాయణ, కే శ్రీనివాసరావు,కే వెంకట్రావు, కే మురళి జంగారెడ్డిగూడెం డివిజన్ ,ఏలూరు డివిజన్‌కు సంబంధించిన విద్యుత్ మీటర్ రీడర్స్ పాల్గొన్నారు.

# న్యాయవాదుల నూతన కార్యవర్గ ఎన్నిక



కైకలూరు,మేజర్‌న్యూస్: కైకలూరు న్యాయవాదుల సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక.2024-25 సంవత్సరానికి నిర్వహించి నారు.ఈఎన్నికల్లో అధ్యక్షులు: గురజాడ ఉదయశంకర్.ఉపాధ్యక్షులు:రాగాని సుబ్రహ్మణ్యేశ్వరరావు.కార్యదర్శి: కుమ్మరికుంట కోటయ్య.సహాయ కార్యదర్శి: బోడావుల ఇందిర. కోశాధికారి:గునుకుల జితేంద్రబాబు .గ్రంథాలయ కార్యదర్శి: రజీమున్నీ.క్రీడా కార్యదర్శి: అద్దగర్ల శాంతి స్వరూప్. సాంస్కృతిక కార్యదర్శి:సరిపల్లిరత్న రాజు. మహిళా ప్రతినిధి: కనుమూరి రమాదేవి.ఈ కార్యవర్గం ది: 27.వ తేదీన భాధ్యతలు స్వీకరిస్తారు. తెలిపారు.

# కూటమి అభివృద్ధి చూడలేకే వైసీపీ అసత్య ప్రచారం

జనసేన నేత కొల్లి బాబి



కైకలూరు,మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ఐకమత్యాన్ని, ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసిపి మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు ఓ పత్రికలో కూటమిలో కుమ్ములాట అని అసత్య కథనాలు ప్రచురించి విష ప్రచారం చేస్తున్నారని కైకలూరు నియోజకవర్గ జనసేన నాయకులు కొల్లి వరప్రసాద్ (బాబి)తెలిపారు.గురువారం కైకలూరు పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయం నందు బాబి మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఖండించారు. ఈ సందర్భంగా బాబీ మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఘర్షణ తనను కలిచివేసిందని,యువత క్షణికావేశంలో టిడిపి నాయకులు మాల్యాద్రి షాపు వద్ద గొడవ పడటాన్ని తప్పు పట్టి మాల్యాద్రికి మరియు టిడిపి నేతలకు జనసేన తరుపున బాబి మీడియా ద్వారా క్షమాపణ చెప్పారు. ఈ ఘర్షణ పార్టీల మధ్య జరిగిన వైరం కాదని, ఇద్దరు వ్యక్తులు మధ్య జరిగిందని అటువంటి ఘర్షణను ఓ పత్రిక జనసేన,టిడిపి కుమ్ములాట అని రాయడం అవహేళన చర్య అని భావించారు. వైసీపీ రాజకీయం ముగిసిన అధ్యయమని, వారి అసత్య ఆరోపణలను నమ్మే రోజులు లేవన్నారు. మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్ మీరు ఓడిపోయారని ఇంట్లో పడుకోవాలని సవాల్ విసిరారు. కైకలూరులో డిఎన్ఆర్ పై రెడ్ బుక్ ఓపెన్ చేస్తున్నామని జగనన్న గ్రీన్ విలేజ్ పక్కన 60,70 ఎకరాలు అక్రమంగా కొనుగోలు చేశారని, అంతేకాకుండా రేషన్ బియ్యం స్కామ్ లో కూడా ఉన్నారని రుజువు చేసి త్వరలో జైలుకు పంపుతామని డిఎన్ఆర్ ను బాబి హెచ్చరించారు. ప్రస్తుతం మట్టి టిప్పర్లు హైవే పనుల నిమిత్తం నియోజకవర్గం దాటకుండా చెక్ కట్టి మైనింగ్ చేస్తున్నామని, మీకు లాగా బినామీల పేర్లు పెట్టి అక్రమంగా మైనింగ్ చేయట్లేదని పేర్కొన్నారు. కొల్లేరు మరియు నామినేటెడ్ పదవులపై మాట్లాడారు. కార్యక్రమంలో జనసేన వీర మహిళ తోట లక్ష్మి, సొంటి రాజేశ్వరి, బోయిన రాజేష్, పుప్పాల సూర్య ప్రకాష్, తులసి పూర్ణ, మోరు విజయ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# గో కార్ట్ ఛాంపియన్‌షిప్ గెలుచుకున్న స్వర్ణాంధ్ర విద్యార్థులు



నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ నిర్వహించిన పోటీలలో మండలంలోని సీతారాంపురంలో గల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ విద్యా సంస్థల మెకానికల్ తృతీయ సంవత్సరం విద్యార్థులు గోకార్ట్ ఛాంపియన్‌షిప్ గెలుచుకున్నారు. కెప్టెన్ రాంబాబు, వైస్ కెప్టెన్ టీఎస్ స్వామిల ఆధ్వర్యంలో స్పార్క్ రేసర్ పోటీలలో పాల్గొన్నారు. ఛాంపియన్‌షిప్ తో పాటు రూ.10వేలు బహుమతి సాధించారు.ఈసందర్భంగా గురువారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ కెవి సత్యనారాయణ, కోశాధికారి కొండవీటి త్రినాథ్, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ గోపీచంద్ తదితరులు విజేతలను అభినందించారు.

# కోకో గింజల సమస్యను పరిష్కరించకపోతే ఉద్యమం





**– రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని రైతులను ఆదుకోవాలి**
**– విజయరాయిలో రాష్ట్ర సదస్సు తీర్మానం**

**పెదవేగి,మేజర్‌న్యూస్ :** కోకో గింజలు కొనుగోలు సమస్యను వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని కోకో రైతుల రాష్ట్ర సదస్సు హెచ్చరించింది. కంపెనీల మోసాలతో కోకో రైతులు నష్టాలు కూరుకుపోతున్నారని రాష్ట్రసదస్సు ఆందోళన వ్యక్తం చేసింది. గురువారం పెదవేగి మండలం విజయరాయి గాంధీనగర్ లోని సీతారామ కళ్యాణ మండపంలో ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం ఆధ్వర్యంలో కోకో రైతుల రాష్ట్ర సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు బొల్లు రామకృష్ణ, బోళ్ళ సుబ్బారావు,ఈడ్పుగంటి శ్రీనివాసరావు అధ్యక్ష వర్గంగా వివరించారు. ఈ సదస్సులో కోకో రైతుల సమస్యలపై చర్చించి తీర్మానాలు ఆమోదించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.కేశవరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని కోకో గింజలు కొనుగోలు సమస్యను వెంటనే పరిష్కరించకపోతే కోకో రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 75వేల ఎకరాలలో కోకో తోటల సాగు ఉందని, ఏలూరు జిల్లాతో పాటు తూర్పుగో దావరి, పశ్చిమగోదావరి, కోనసీమ, కాకినాడ, అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో కొబ్బరి, ఆయిల్ పామ్ తోటల్లో కోకో అంతర పంటగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్,ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి మాగంటి హరిబాబు మాట్లాడుతూ కోకో రైతులం సంఘటితంగా లేకపోవడం వలన కంపెనీలు సిండికేట్ గా మారి మనల్ని ఇబ్బంది పెడుతున్నాయన్నారు.కంపెనీలు రైతులను ఇబ్బందులు పెట్టే ధోరణితోనే ఉన్నాయన్నారు. పాత గింజల కొనుగోలుపై కంపెనీలు స్పష్టత ఇవ్వడం లేదన్నారు.ఈ సదస్సులో విజయరాయి ఉద్యాన పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త మాధవీలత, పెదవేగి ఆయిల్ ఫెడ్ కర్మాగారం పరిధి ఆయిల్ పామ్ రైతుల సంఘం అధ్యక్షులు ఉండవల్లి వెంకటరావు, ప్రాంతీయ కొబ్బరి రైతుల సంఘం ఉపాధ్యక్షులు మున్నంగి సుబ్బారెడ్డి,ప్రముఖ కోకో రైతులు పర్వతనేని గంగాధర రావు (బాబ్జి),బొమ్మా రెడ్డి రామచంద్రారెడ్డి,ఆశ్రమం ప్రసాద్, కోనేరు సతీష్ బాబు,కూసం రామిరెడ్డి, పానుగంటి అచ్యుతరామయ్య, గుడిబండి వీరారెడ్డి, ఎస్.సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు సిహెచ్.బాబూరావు, తూర్పుగోదావరి జిల్లా కోకో రైతు ఉప్పల కాశీ,కోనసీమ జిల్లా కోకో రైతు కొప్పిశెట్టి ఆనంద వెంకటప్రసాద్,ఎన్టీఆర్ జిల్లా కోకో రైతు కొసరాజు రాధాకృష్ణ తదితరులు మాట్లాడారు.

– 24న ధర్నాలు,రాస్తారోకోలు –కోకో గింజలు కొనుగోలు సమస్యపై ఈనెల 24,25 తేదీల్లో ధర్నాలు, రాస్తారోకో కార్యక్రమాలు నిర్వహించాలని, ఎంపీలు ఎమ్మెల్యేలు, జిల్లాల కలెక్టర్లకు వినతి పత్రాలు అందించాలని, సమస్యను పరిష్కరించకపోతే కోకో గింజలు కొనుగోలు చేస్తున్న కంపెనీల గోడౌన్స్ ముందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టాలని కోకో రైతుల రాష్ట్ర సదస్సు పిలుపునిచ్చారు.

# ఒంటి పూట బడులు సక్రమంగా నిర్వహించాలి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 17వ తేదీ నుంచి ఒంటి పూట బడులు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ఏలూరు జిల్లాలో అవి పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు. కావున ఒంటిపూట బడులు నిర్వహించకుండా, ప్రభుత్వ ఆదేశాల్ని పట్టించుకోకుండా ఉదయం 8గం.లకు నుండి రాత్రి 7 గం.ల వరకు క్లాసులు నిర్వహిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని గురువారం పిడిఎస్‌యు ఆధ్వర్యంలో డిఇఓ ఎం.వెంకట లక్ష్మమ్మకి వినతి పత్రం ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు కాకినాని, నగర అధ్యక్షుడు వై. యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# 5 సంవత్సరాల లోపు పిల్లల ఆధార్ నమోదు పూర్తిచేయాలి

**– 15 నుంచి 17 సంవత్సరాలు గలవారి ఆధార్ అప్ డేట్ చేసుకోవాలి**





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలో 5 సంవత్సరాల లోపు పిల్లల ఆధార్ వివరాలు నమోదును పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి ఆధార్ మోనటరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆధార్ ఎన్ రోల్ మెంట్, ఆధార్ బయోమెట్రిక్, అప్ డేట్ అంశాలపై సమీక్షించారు.ఆధార్ కార్డుల నవీకరణ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. జిల్లాలో 5 సంవత్సరాలలోపు,15–17 వయస్సు ఉన్న విద్యార్థులకు ఆధార్ బయోమెట్రిక్ నవీకరణల అవసరాన్ని నొక్కిచెప్పారు. నీట్, జెఈఈ వంటి జాతీయ ప్రవేశ పరీక్షల్లో సజావుగా నవీకరణ ఉండేలా, సమస్యలను నివారించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆధార్ కార్డుల నవీకరణ పెండింగ్ ప్రక్రియపై దృష్టిసారించాలన్నారు. గడిచిన 30 రోజుల్లో జిల్లా పరిధిలో 57,481 ఆధార్ కార్డుల నమోదు ప్రక్రియ జరిగిందన్నారు. ఆధార్ నవీకరణ ప్రక్రియలో ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. జిల్లాలో అంగన్వాడీ కేంద్రాల్లో, అనాథ శరణాయాల్లో ఉన్న పిల్లల ఆధార్ ఎన్ రోల్ మెంట్ లో వచ్చే సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఈ విషయంపై ఐసిడిఎస్ పిడి సంబంధిత వివరాలను ఉదయ్ సంస్థ అధికారులకు అందజేయాలన్నారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, ఉదయ్ సంస్థ అసిస్టెంట్ మేనేజరు జి. గిరిధర్, జెడ్పి సిఇఓ భీమేశ్వరరావు , ఎల్డిఎం డి. నీలాద్రి, ఏలూరు డిఎస్పీ శ్రావణ్ కుమార్, సోషల్ వెల్ఫేర్ జెడి జయప్రకాష్, డ్వామా పిడి సుబ్బారావు, డిఇఓ వెంకటలక్ష్మమ్మ, ఐసిడిఎస్ పిడి పి.శారద ,ఆర్.ఐ.ఓ. యోహాన్, పోస్టల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నేడు మాధవాయిపాలెం ఫెర్రీ వేలం

**నరసాపురంరూరల్,మేజర్‌న్యూస్ :** మండల పరిషత్ ఆధీనంలోని మాధవాయిపాలెం ఫెర్రీ లో పన్నులు వసూళ్లకు శుక్రవారం పాట నిర్వహించనున్నారు. 2025–26 సంవత్సరాలకు గాను షీ ల్డ్ టెండర్, బహిరంగ వేలం పద్ధతిలో పాట నిర్వహిస్తారు. ఈనెల 17 నాటికి 15 టెండర్ షెడ్యూల్ అమ్మకం జరగగా, ఎనిమిది మంది మాత్రమే డిపాజిట్లు చెల్లించారు. జాయింట్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు వేలం నిర్వహిస్తామని ఎంపీడీవో జీవీఎస్ రామకృష్ణం రాజు తెలిపారు.

## ఐఎల్‌టిసిని సందర్శించిన ఆర్డీవో రాజు



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :**మండలంలోనిరుస్తుంబాద పంచాయతీలో గల ఇంటర్నేషనల్ లేసు ట్రేడ్ సెంటర్లో ఈపిసిహెచ్ ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి జరగనున్న హ్యాండీక్రాఫ్ట్ ఎక్స్ పో ఏర్పాట్లను ఆర్డీవో దాసి రాజు గురువారం పరిశీలించారు. హ్యాండీ క్రాఫ్ట్ ప్రదర్శన స్టాల్స్, వేదిక, రోడ్డు మార్గం తదితర వాటిని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యం అంజయ్య, హ్యాండీ క్రాఫ్ట్ ఐఎల్‌టిసి కన్వీనర్ కలవుకొలను నాగ తులసీరావ్,తాతాజీ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు వెంకన్న ట్యాంక్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఈనెల 21వ తేది శుక్రవారం ఏలూరు 1వ పట్టణంలో గల వెంకన్న ట్యాంక్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ లైన్ల వార్షిక మరమత్తుల నిమిత్తం ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపదల చేయబడును. ఈ సమయంలో వెంకన్న ట్యాంక్ సబ్ స్టేషన్ పరిధిలో గల కొత్తగూడెం సెంటర్,7 కాలవులు సెంటర్, చాటపర్రు రోడ్, తూర్పు వీధి సాయి బాబా గుడి సెంటర్,తూర్పు వీధి గంగానమ్మ గుడి ఏరియా, వీవర్స్ కాలనీ, తూర్పు వీధి,ఫిల్ హౌస్ పేట,మాదేపల్లి రోడ్ పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆపరేషన్ కె.ఎం.అంబేద్కర్ తెలిపారు.కనుక వినియోగదారులు సహకరించాలని కోరారు.

## రఘునాథ స్వామి సన్నిధికి రైతుల సమస్యలు



**నూజివీడు,మేజర్ న్యూస్ :** రఘునాథ స్వామినీ కలిసి రైతులు తమ బాధను స్వామివారికి చెప్పుకోవడానికి సిద్ధమవుతున్న వేంపాడు రైతులు. ప్రొఫెసర్ దొనేటి శివాజీకి వేంపాడు రైతులందరూ సంఘీభావం తెలపడానికి సిద్ధమావుతున్నట్లు సమాచారం. వేంపాడు భూ సమస్యల పరిష్కారం కోసం రఘునాథ స్వామిని కలిసి మా బాధను విన్నవించుకుంటాము. గొల్లపల్లిలో 21వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటలకు రోడ్డు మీద ఉన్న ఆంజనేయ స్వామి గుడి దగ్గర నుంచి కాలి నడకతో బయలుదేరి రఘునాథ స్వామి దేవాలయంలో స్వామివారికి రైతుల సమస్యను విన్నవించు కోవడానికి ప్రొఫెసర్ శివాజీ వెళ్లడనికి కార్యాచరణ రూపొందించుకున్నారు.కనుక అవకాశం గల వేంపాడు రైతు సోదరులు అందరు,బాధిత రైతుల సానుభూతిపరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని శివాజీకి సంఘీభావం తెలియచేయాలని కోరారు.

# రైతుల వద్ద ధాన్యం కొనుగోళ్లకు సిద్ధం కావాలి



**– అధికారులకు జేసి రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశం**

**భీమవరం,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి రబీ (దాళ్వా) ధాన్యం కొనుగోళ్లపై గురువారం ధాన్యం సేకరణ కమిటీ సభ్యులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాల ద్వారా ధాన్యం కొనుగోళ్లపై గ్రామస్థాయిలో రైతులందరికీ పూర్తి అవగాహన కల్పించడం జరిగిందని, అలాగే కనీసం మద్దతు ధర వివరాలను కూడా తెలియజేయడం జరిగిందన్నారు. కనీస మద్దతు సాధారణ రకం క్వింటాల్ కు రూ. 2,300 లు,గ్రేడ్-ఏ రకం రూ. 2,320లు మద్దతు ధర కల్పించడం జరిగిందని తెలిపారు. నాణ్యత ప్రమాణాలు లోబడి ముఖ్యంగా తేమ శాతం 17 కన్న తక్కువ ఉండేటట్లు బాగా ఆరబెట్టి శుద్ధి చేసుకొని రైతు సేవ కేంద్రమునకు తీసుకువచ్చే విధంగా సంబంధిత శాఖల అధికారులు రైతులందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి రైతు సేవా కేంద్రంలో తగినంత సిబ్బందిని నియమించి వారికి పూర్తిస్థాయిలో శిక్షణను అందించాలని,ధాన్యం కొనుగోలులో ఎటువంటి సమస్యలు లేకుండా రైతులకు సేవలు అందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ టి.శివరాం ప్రసాద్,డీఎస్ఓ ఎన్.సరోజ,జిల్లా సహకార శాఖ అధికారి ఎం.నాగరాజు, జిల్లా రవాణా శాఖ అధికారి బి.ఉమా మహేశ్వరరావు, లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ వివి నాగరాజారావు, మార్కెటింగ్ ఏడి కె.సునీల్ కుమార్, ఏఎస్ఓ ఎం.రవిశంకర్, వ్యవసాయ శాఖ అధికారి ప్రియదర్శిని, జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు సామంతపూడి శ్రీరామరాజు, సెక్రెటరీ కె.శ్రీనివాస్,సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 10 ఆటో రిక్షాలపై
# కేసులు నమోదు



**ఏలూరు,మేజర్‌న్యూస్:**ఉప రవాణా కమిషనరు షేక్ కరీమ్ ఆదేశాల మేరకు వాహన తనిఖీ అధికారి ఎస్.బి.శేఖర్ గురువారం ఏలూరు పట్టణములో ఆటో రిక్షాలు,ఇతర వాహనాలను తనిఖీ చేశారు. ఇటీవల వస్తున్న ఫిర్యాదుల నేపథ్యములో 60కి పైగా ఆటో రిక్షాల్లోని లౌడ్ స్పీకర్ల కనెక్షన్లను తొలగించారు .వాహనాలకు అదనంగా ఏర్పాటు చేసిన ఎల్.యి.డి. లైట్లను తీయించివేసి, 10 ఆటో రిక్షాలపై కేసులు నమోదు చేసినట్లు డీటీసీ కరీమ్ తెలిపారు. వాహనాలకు అదనంగా ఏర్పాటు చేసిన ఎల్.యి.డి. లైట్ల వలన ఎదురుగా వచ్చే వాహనచోదకులకు ఇబ్బంది కలుగుతుందని, ఆటో రిక్షాల్లోని లౌడ్ స్పీకర్ల నుంచి వెలువడే అధిక ధ్వని ప్రయాణికులు అసౌకర్యానికి గురిచేస్తుందని డీటీసీ తెలిపారు.

రహదారి భద్రతా నియమాలను ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు.

## 22న ఆకివీడులో
## వివి గిరి డిగ్రీ కాలేజ్‌లో జాబ్ మేళా

భీమవరం,మేజర్‌న్యూస్: స్థానిక యువతీ,యువకులకు ఉద్యోగ అవకాశాల కల్పనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ,నేషనల్ కెరియర్ సర్వీస్ వారి చే వివి గిరి డిగ్రీ కాలేజీ లో ఈ నెల 22వ తేదీన ఉద్యోగ దిక్చూచి –మెగా ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుంది అని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.లోకమాన్,కళాశాల ప్రిన్సిపాల్ కె.సుజాత, సి.పి.డి.సి సెక్రటరీ డాక్టర్ పి.బి.ప్రతాప్ కుమార్ తెలియజేసారు. ఈ ప్లేస్మెంట్ డ్రైవ్‌లో అమర రాజా గ్రూప్, సూర్యమిత్ర ఎక్సిమ్ ప్రైవేట్ లిమిటెడ్, ఎల్అండ్‌టి ఫైనాన్స్,ఇండస్ ఇండ్ బ్యాంకు,ముత్తూట్ ఫైనాన్స్, అరబిందో ఫార్మా,అపోలో ఫార్మసీ,మొదలైన ప్రముఖ కంపెనీలతో పాటు మరికొన్ని ఇతర కంపెనీలలో ఫిట్టర్, ఎలక్ట్రీషియన్,సూపర్వైజర్,ఫార్మా అసిస్టెంట్,మెషిన్ ఆపరేటర్, లోన్ ఆఫీసర్ మొదలైన ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుంది. వివిధ కంపెనీలలో మొత్తం 500 లకు పైగా ఉద్యోగావకాశాలు కల్పించడం జరుగుతుందని కావున 18–35 సంవత్సరాల వయస్సు కల్గిన పురుష,మహిళా అభ్యర్థులు అర్హులని కంపెనీల నియమాలను అనుసరించి ఎంపిక చేస్తారని,నిరుద్యోగ యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షి తున్నాం.ఆసక్తి ఉన్న వారు ఈ క్రింది లింక్ లో రిజిస్ట్రేషన్ చేసుకుని ఇంటర్వ్యూలకు హాజరు కాగలరు ఇతర వివరములకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.లింక్ https://naipunyam.ap.gov.in శ్రీనివాస్ –86885 94244,ప్రసన్న – 70138 96277

# బాలికలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి






**– జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రత్న ప్రసాద్**

**ఏలూరు,మేజర్ న్యూస్:** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ జీవీఆర్ నగర్‌లోని వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహాన్ని సందర్శించారు. బాలికల వసతి గృహంలో అందిస్తున్న వసతులు,వారికున్న రక్షణ సౌకర్యాలపైన వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బాలికలతో మాట్లాడుతూ నేటి సమాజంలో బాలికల పైన అత్యాచారాలు పెరిగిపోయాయి కావున బాలికలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆకతాయిల నుండి సమస్యలు ఎదురైనప్పుడు ఉపాధ్యాయులకుగాని తల్లిదండ్రులకు కానీ లేదా జిల్లా న్యాయ సేవ అధికారిక సంస్థ కానీ తెలియజేయాలని సూచించారు. బాధితులకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అన్నివేళలా అందుబాటులో ఉంటుందని కావున బాల బాలికలకు ఎటువంటి సమస్యలు ఎదురైనా 15100 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయవచ్చని సూచించారు అలాగే బాలికల అత్యాచార నిరోధక చట్టము పైన అవగాహన కలిగించారు. కార్యక్రమంలో న్యాయవాది రత్న రాజు, అసిస్టెంట్ బి.సి.వెల్ ఫేర్ ఆఫీసర్ టి.వేంకటేశ్వర్లు ,వసతి గృహ వార్డెన్ శ్రీమతి ఝాన్సీ రాణి తదితరులు పాల్గొన్నారు.

## 2019 అక్టోబర్ 15 కంటే ముందు ఆక్రమించిన స్థలాలు క్రమబద్ధీకరణ



**టి.నరసాపురం,మేజర్ న్యూస్:** 2019 అక్టోబర్ 15 కంటే ముందు ఉన్న ఆక్రమణలను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం జీవో జారీ చేసిందని తహసీల్దార్ టి.సాయిబాబు తెలిపారు. టి. నరసాపురం కార్యాలయంలో వీఆర్వో డిజిటల్ అసిస్టెంట్లుతో కలిసి గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ 2019 అక్టోబర్ 15 కంటే ముందు ఆక్రమించిన వారికి నిబంధ నలు అనుసరించి మహిళల పేరున మాత్రమే క్రమబద్ధీకరణ పట్టాలను మంజూరు చేయాలన్నారు. 150 గజాల వరకు ఉచితంగా క్రమబద్ధీకరణ చేయాలని, లబ్దిదారుల కుటుంబ సభ్యులు ఆదా యపన్ను చెల్లింపుదారులు అయి ఉండకూడదన్నారు. నెలకు రూ.10 వేలలోపు ఆదాయం ఉండాలని, నెలకు రూ.300లోపు విద్యుత్ చార్జీలు చెల్లింపు ఉండాలని, మెట్ట మాగాణి కింద కలిపి 10 ఎకరాలకు మించి ఉండకూడదని,ఆర్సీసీ రూఫ్,అప్ బెస్తాస్ రూఫ్తు ఇటుక గోడలతో నిర్మించి ఉండాలన్నారు. నాలుగు చక్రాల వాహనం ఉండకూడదని తహసీల్దార్ సాయిబాబు వివరించారు. ఈ సమావేశంలో రిసర్వే డిప్యూటీ తాసిల్దార్ స్రవంతి, గ్రామ రెవెన్యూ అధికారులు,డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి హుండీలు లెక్కింపు



**పాలకొల్లు, మేజర్ న్యూస్ :** శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం, హుండీలు గురువారం లెక్కించగా 105 రోజులకు 15,01,481 రూపాయలు భక్తులు సమర్పించిన నగదు వచ్చినట్లు ఈవో తెలిపారు. భీమవరం,దేవాదాయశాఖ, ఇన్స్పెక్టర్, వర్ధినీడి వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో ఈ లెక్కింపు జరిగింది. లెక్కింపులో పాల్గొన్న ఈవో రంగరాజన్, ఈవో నాగజ్యోతి,ఇతర ఆలయముల సిబ్బంది,విశ్రాంతి బ్యాంకు ఉద్యోగస్తులు,సేవ కార్యకర్తలు,భక్తులు ,రెవెన్యూ సిబ్బంది పోలీస్ వారు సుమారు 100 మంది ఈ లెక్కింపులో పాల్గొన్నట్లు కార్యనిర్వాహణాధికారి ముచ్చర్ల శ్రీనివాస్ తెలిపారు.

## రూ.15లక్షలతో కొమ్ముచిక్కాల నుండి రహదారి మరమ్మత్తుల పనులు



**పోడూరు,మేజర్ న్యూస్ :** మండలంలో కొమ్ముచిక్కాల గ్రామం నుండి వీరవాసరం మడుగు పోలవరం గ్రామం వరకు రహదారి మరమ్మత్తుల పనులు ప్రారంభమయ్యాయి. కొమ్ముచిక్కాల గ్రామంలో పోడూరు మండల అధ్యక్షులు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు ఆధ్వర్యంలో పూజ జరిగింది. 15 లక్షల రూపాయల వ్యయంతో రహదారి మరమ్మత్తుల పనులు ప్రారంభం అయ్యాయి గత ఐదు సంవత్సరాల కాలంలో రహదారి నిర్మాణాలు లేదా కనీసం మరమ్మతులు కూడా నోచుకోక ప్రజలు ఎంతో ఇబ్బంది పడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రహదారులపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ ప్రజలు రవాణా కష్టాలను తొలగిస్తుంది అని గొట్టుముక్కల సూర్యనారాయణరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కొండ వాగులపై కల్వర్టు, వంతెనలను నిర్మించాలి



**– గిరిజన ఆశ్రమ పాఠశాలలకు నాణ్యమైన సరుకులు సరఫరా చేయాలి**

**బుట్టాయగూడెం,మేజర్ న్యూస్:** ఏజెన్సీ ప్రాంతంలో అన్ని కొండవాగుల పై కల్వర్టు, వంతెన లను త్వరితగతిన పూర్తి చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు మొడియం నాగమణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా చైతన్య యాత్ర నాల్గవ రోజు గురువారం మండలం లోని కోర్సవారిగూడెం, అంతర్వేదిగూడెం, రెడ్డిగణపవరం, కోటనాగవరం, బుట్టాయగూడెం, లక్ష్మీదుగూడెం, జైనవారిగూడెం గ్రామ లలో జరిగింది. ఈ యాత్రను ఉద్దేశించి సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు మొడియం నాగమణి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 77 ఏళ్ళు కావస్తున్న ఏజెన్సీ గ్రామాలలో కొండ వాగుల పై కల్వర్టులు వంతెనల నిర్మాణం చేయడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయని విమర్శించారు. వర్షాకాలంలో ఉధృతంగా ప్రవహించే వాగులు,కొండవాగులపై కల్వర్టు, వంతెనలు లేక ప్రజానీకానికి అనేక ఆటంకాలు కలిగిస్తుందన్నారు. వర్షాకాలంలో అవసరాల నిమిత్తం మండల కేంద్రాలకు వచ్చే ప్రజలకు పొంగే వాగులలో కొట్టుకుపోయే ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. తక్షణమే అన్ని వాగులు కొండ కాలువలపై కల్వర్టులు నిర్మాణం చేపట్టాలని ఆమె ప్రభుత్వం న్ని డిమాండ్ చేశారు.

అనంతరం సిపిఎం పార్టీ బుట్టాయిగూడెం మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ, పోలవరం మండల కార్యదర్శి కారం భాస్కర్ మాట్లాడుతూ ఐటిడిఎ పరిధిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలకు నాణ్యమైన సరుకులు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికలలో ఇచ్చిన జిఓ నెం 3కు చట్టబద్దతకల్పిస్తూ ఏజెన్సీ ప్రాంతానికి ప్రత్యేక డి ఎస్ సి నిర్వహించాలని అన్నారు. ఆశ్రమ పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ఐటిడిఎకు గిరిజన ఉప సంచాలకులు ను నియమించాలని డిమాండ్ చేశారు.ఈ యాత్రలో సిపిఎం నాయకులు పోలోజు నాగేశ్వరావు,చుండ్రు బుల్లెమ్మ,కె భీమరాజు,ఎస్ సాయి కృష్ణ,టి శాంతి,కూరం సత్యనారాయణ,పి అక్కమ్మ,కె లక్ష్మి,శివ,లక్ష్మి,రాము, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బాలల సంక్షేమ,రక్షణ కమిటీలలో భాగస్వాములు కావాలి

**– స్వచ్ఛంద సేవా సంస్థలకు బాలల హక్కుల కమిషన్ పిలుపు**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు ఎంపిడివో కార్యాలయ సమావేశ మందిరంలో చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ (క్రాఫ్) సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఉదయం 11 గంటలకు కె హెరాల్డ్ బాబు అధ్యక్షతన స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు జే రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం బాలల హక్కుల పరిరక్షణ కొరకు ఎంతో కృషి చేస్తుందని జిల్లా వ్యాప్తంగా గ్రామ స్థాయిలో ఏర్పాటు చేస్తున్న బాలల సంక్షేమ,రక్షణ సమన్వయ కమిటీలలో స్వచ్ఛంద సేవా సంస్థలు భాగస్వాములు కావాలి అని పిలుపునిచ్చారు. సీడబ్ల్యూసీ ఇన్చార్జి ఛైర్మన్ పీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బాల్య వివాహాలు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు సేవా సంస్థలు కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు. పశ్చిమ గోదావరి జిల్లా ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ జిల్లా కార్యదర్శి నేతల రమేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ సంస్థలు సేవా సంస్థలు సమన్వయంతో కలిసి పని చెస్తేనే మెరుగైన ఫలితాలు కనపడతాయని జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో స్వచ్ఛంద సేవా సంస్థలతో సమావేశం నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జే శివకృష్ణ ,యం నికోల సేవా రాజారావు, సీహెచ్ ప్రభాకర్ రావు ,యస్ రవిబాబు, ఆర్ వినోద్ కుమార్ ,యు బాలస్వామి,టీ.సంధ్యానాని,జి.విజయ భాస్కర్ ,పీవీ రమణ ,ఆర్ ప్రసాద్, కే వరకుమార్,వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# యువత చేతిలో దేశ భవిష్యత్తు





**– సీబీఐ మాజీ జాయింట్ డైరక్టర్ వి.వి.లక్ష్మీ నారాయణ**

**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో మూడు రోజుల పాటు జరుగనున్న సాంకేతికోత్సవం టెక్ యుఫోరియా 2కె25 గురువారం అట్టహాసంగా ప్రారంభించబడింది. కళాశాలలో గురువారం ఉదయం జరిగిన సాంకేతికోత్సవ ప్రారంభ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిబిఐ మాజీ జాయింట్ డైరక్టర్ వి.వి.లక్ష్మీ నారాయణ జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ అభివృద్ధి యువత చేతుల్లోనే ఉందని, దానికనుగుణంగా వారి ఆలోచనల్లో మార్పు రావాలన్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలుపొంది, నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్ అనుసరిస్తున్న విధానం వల్ల మన వాళ్ళు మాకు వీసా వస్తుందో రాదో అని, గ్రీన్ కార్డు వస్తుందో రాదో అని ఆందోళన చెందుతున్నారు కానీ భారత దేశానికి వెన్నెముక లాంటి మీలాంటి యువత తలచుకుంటే మన వాళ్ళు అమెరికా ఎంబసీ ముందు వీసాల కోసం ఎదురు చూడటానికి బదులు అమెరికన్ దేశస్తులే మన భారతదేశ ఎంబసీ ముందు నిలబడి వీసాల కోసం ఎదురు చూసే పరిస్థితిని తీసుకుని రాగలరన్నారు. టెక్నాలజీ అనేది రెండు వైపులా పదునున్న కత్తి లాంటిదని దానిని జాగ్రత్తగా వాడాలన్నారు. ఒక్కోసారి సొంతంగా చేసే దాని కంటే సమిష్టిగా చేసిన దానిలో మంచి ఫలితాలు వస్తాయని, అందుకే మీలో మీరు కొంతమంది గ్రూపులుగా ఏర్పడి సమాజంలో ఉన్న సమస్యలను అవగాహన చేసుకుని వాటి పరిష్కారం కోసం పనిచేస్తే తప్పకుండా మంచి ఫలితాలు సాధించగలరని తెలిపారు. కళాశాల పాలక వర్గ అధ్యక్ష, కార్యదర్శులు గ్రంధి సత్యనారాయణ,చలంచర్ల సుబ్బారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ రత్నాకర్ రావు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భాస్కరరాజు తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో కళాశాల పాలక వర్గ కోశాధికారి బాల కాశయ్య, సంయుక్త కార్యదర్శి పాబోలు వెంకటేశ్వర రావు, టెక్నికల్ డైరెక్టర్ చక్కా అప్పారావు, సాంకేతిక ఉత్సవ కమిటీ కన్వీనర్ డాక్టర్ రాంబాబు, వివిధ విభాగాల అధిపతులు, వివిధ కళాశాలల నుండి విచ్చేసిన విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో శక్తి యాప్ పై అవగాహన





**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం.సుబ్బారావు నేతృత్వంలో గురువారం స్థానిక ప్రభుత్వ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ కళాశాలలో శక్తి యాప్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ విద్యార్థినులకు శక్తి యాప్ వినియోగం, దాని ప్రాముఖ్యత, అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను ఎలా సంప్రదించు కోవాలనే అంశాలపై విశదంగా అవగాహన కల్పించారు. మహిళల భద్రతను మెరుగుపరిచేందుకు ప్రత్యేకంగా రూపొందించిన ఈ యాప్,అత్యవసర సందర్భాల్లో కేవలం ఒక్క క్లిక్‌తో పోలీసులకు సమాచారం చేరేలా రూపొందించబడిందని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ ఎం.సుబ్బారావు మాట్లాడుత మహిళలు తమ భద్రతకు సంబంధించిన సమస్యలను భయపడకుండా, సంకోచం లేకుండా పోలీసులకు తెలియజేయాలని,శక్తి యాప్ ద్వారా ఎలాంటి పరిస్థితుల్లోనైనా తక్షణ సహాయం పొందవచ్చనిఏదైనా అసౌకర్యం లేదా అత్యవసర పరిస్థితి ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థినులు, మహిళా పోలీస్ అధికారులు తదితరులు పాల్గొని, శక్తి యాప్ వినియోగంపై ప్రాముఖ్యతను తెలిపారు.

# రైలు నుండి జారిపడి వ్యక్తి మృతి



**భీమడోలు,మేజర్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలు గ్రామానికి చెందిన అంబటి సుబ్బా రెడ్డి అనే వ్యక్తి భీమడోలు రైల్వే స్టేషన్‌లో విశాఖపట్నం వైపు వెళ్ళు సింహాద్రి రైలు నుంచి జారిపడి మృతి చెందాడు. మృత దేహంను ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మార్చురి గదిలో భద్ర పరిచటమైనది. ఏలూరు రైల్వే ఎస్ఐ సైమన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మొక్కజొన్న ఫ్యాక్టరీ వద్ద లారీ డ్రైవర్లు ఆందోళన



**పెదవేగి,మేజర్ న్యూస్ :** పెదవేగి మండలం బాపిరాజుగూడెం గ్రామంలోని ఐశ్వర్య మొక్కజొన్న ఫ్యాక్టరీ వద్ద లారీ డ్రైవర్లు ఆందోళన చేశారు. ఐశ్వర్య మొక్కజొన్న ఫ్యాక్టరీకి లారీలు వచ్చి సుమారుగా మూడు నుంచి తొమ్మిది రోజులు అవుతున్నా పట్టించుకోని పరిస్థితి. డ్రైవర్లకు వసతులు లేక భోజనానికి ,ఇబ్బంది పడుతున్న పరిస్థితి, ఫ్యాక్టరీ నుంచి రెండు కిలోమీటర్లు భోజనానికి వెళ్లాల్సిన ఇబ్బంది ఏర్పాడింది. లారీడ్రైవరలు వడదెబ్బకు స్పృహ తప్పి పడిపోయినా పట్టించుకోవడంలేదని వాపోయారు. పెదవేగి మండలంలో ఉన్న మొక్కజొన్న ఫ్యాక్టరీలు అన్నిచోట్ల ఇదే పరిస్థితి అని లారీ డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు. లారీడ్రైవర్లకు పడుకుంటానికి, త్రాగటానికి భోజనం చేయడానికి వసతులు కల్పించాలని కోరారు.

# నాటు సారా రహితంగా ఏలూరు జిల్లా







**- నవోదయం జిల్లాస్థాయి సమీక్షలో కలెక్టర్ ,ఎస్పీ**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** నాటుసారా రహిత జిల్లాగా ఏలూరు జిల్లాను ఉంచేందుకు సంబంధిత శాఖల అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నాటుసారా నిర్మూలనా కార్యక్రమం నవోదయం 2.0 పై జిల్లాస్థాయి జిల్లా ఎస్పీ కె.పి.ఎస్. కిషోర్, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్‌తో కలిసి జిల్లాస్థాయి సమీక్షా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నవోదయం 2.0 పై అవగాహన కలిగించే కరపత్రాలను, పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నాటుసారా రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా నాటుసారా నిర్మూలించడానికి ప్రభుత్వం నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. నాటుసారా, అక్రమ మద్యం, గంజాయి, తదితర మాదకద్రవ్యాలు, ఏ ఇతర ఎక్సైజ్ నేరాలు గురించి సమాచారం అందించేందుకు నిర్దేశించిన టోల్ ఫ్రీ నెం.14405 ను విస్తృతంగా ప్రచుర్యం చేయాలన్నారు. ఇందుకు సంబంధించి ఆయా గ్రామ, పట్టణ ప్రాంతాల్లో ముఖ్య కూడళ్లలో సదరు ఫోన్ నెంబరు అందరికి తెలిసే విధంగా ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ కె.పి.ఎస్.కిషోర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 141 మద్యం దుకాణాల్లో ఏర్పాటు చేసిన సిసి కెమేరాలను జిల్లా పోలీస్ కార్యాలయం, కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ రూం కు అనుసంధానం అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నాటుసారా సరఫరాను పూర్తిగా నిరోధించేందుకు ముఖ్యంగా అటవీ ప్రాంతంలో నాటుసారా తయారీపై డ్రోన్ల ద్వారా తనిఖీలు చేసేందుకు డ్రోన్ సమకూర్చాలని చేయాలని సూచించారు. దేవాలయాలు, ఆసుపత్రులు లేదా పాఠశాలలకు 100 మీటర్ల పరిధిలో మద్యం దుకాణాలు ఉంటే వాటి సమాచారాన్ని అందజేయాలన్నారు. సమావేశ ంలో ఎక్సైజ్ డిప్యూటీ కమీషనరు బి. శ్రీలత, డిఎఫ్ఓ శుభమ్, జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, ఎక్సైజ్ అసిస్టెంట్ కమీషనరు కె.వి.ఎన్. ప్రభుకుమార్, జిల్లా మద్య నిషేధ అబార్కి అధికారి ఎ. ఆవులయ్య, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పాండురంగారావు, ఏలూరు ఆర్డిఓ అచ్యుత్ అంబరీష్, జెడ్పి సిఇఓ భీమేశ్వరరావు, డిఇఓ వెంకటలక్ష్మమ్మ, డిఐఇవో ప్రభాకరరావు, ఆర్ఐఓ యోహాన్, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ అధికారి రామ్ కుమార్, కమిటీ సభ్యులు మల్లిపూడి కనకదుర్గాదేవి, పలువురు ఎక్సైజ్ శాఖ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఫిర్యాదు దారుల నుండి అందిన అర్జీలు క్షుణ్ణంగా పరిశీలించాలి



**భీమవరం,మేజర్ న్యూస్ :** ఫిర్యాదు దారుల నుండి అందిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, సత్వర పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత తహసిల్దార్లను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి భీమవరం ఆర్డీవో కార్యాలయంలో రెవెన్యూ డివిజన్ పరిధిలోని మండలాల తహసిల్దార్లు, వీఆర్వోలతో సమావేశమై మండలాల వారీగా పి జి ఆర్ ఎస్, రెవెన్యూ సదస్సులు, రీ సర్వే గ్రామసభలో వచ్చిన ఫిర్యాదులు, పెండింగ్ అడంగల్ సవరణలు, 22 ఏ పై వచ్చిన ఫిర్యాదులు, పరిష్కారంపై సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఫిర్యాదు దారుల అర్జీల పరిష్కార సమయంలో సిబ్బంది ఎవరైనా ఫిర్యాదుదారు నుండి డబ్బు ఆశిస్తే ఎట్టి పరిస్థితిలోనూ ఉపేక్షించేది లేదన్నారు. రెవెన్యూ సిబ్బందిపై ఫిర్యాదు వస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. వచ్చిన ప్రతి ఫిర్యాదును పరిశీలించి క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యను పరిష్కరించాలన్నారు. ముందుగా అర్జీదారులకు నోటీసు ఇచ్చి వారికి సమస్యపై అవగాహన కల్పించాలని, వారి నుండి ఏమైనా ధ్రువపత్రాలు అవసరమైతే ఒక వారం రోజులు సమయం ఇచ్చి వారి నుండి సంబంధిత ధ్రువపత్రాలు పొందిన తర్వాత సమస్యను పరిష్కరించాలని ఆయన సూచించారు. నోటీసు ఇవ్వకుండా, క్షేత్రస్థాయిలో పర్యటించకుండా అర్జీని తిరస్కరించ రాదన్నారు. మీరు వీఆర్వోలను క్షేత్రస్థాయిలో పర్యటిస్తుంది, లేనిది అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదుదారులను కార్యాలయాల చుట్టూ తిప్పించుకోకుండా సత్వరమే సమస్యలు పరిష్కారానికి శ్రద్ధ వహించాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో భీమవరం ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఏవో పిఎన్ వి ఎస్ ఎస్ లక్ష్మి, డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు, డిప్యూటీ తహసి ల్దార్లు, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, వీఆర్వోలు, డిఐఓలు పాల్గొన్నారు.

## రైలు ఢీ కొని వ్యక్తి మృతి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** కృష్ణా జిల్లా వేల్పూరు గ్రామంకు చెందిన నంబూరి రవి కుమార్ అనే వ్యక్తి పవర్ పేట రైల్వే స్టేషన్‌లో గుర్తు తెలియని రైలు ప్రమాదంలో మృతి చెందాడు. మృత దేహంను ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో భద్ర పరిచటమైనది. ఏలూరు రైల్వే ఎస్ఐ పి.సైమన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# త్రాగునీటి సమస్య తలెత్తితే సంబంధిత అధికారులపై చర్యలు





**- వారంలోగా కార్యాచరణ ప్రణాళిక :అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** రానున్న వేసవిలో జిల్లాలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఎక్కడైనా త్రాగునీటి సమస్య తలెత్తితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి హెచ్చరించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో గురువారం వేసవిలో త్రాగునీటి సరఫరా,జల్ జీవన్ మిషన్ పథకాల అమలుపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని,సమస్యాత్మక గ్రామాలను ముందుగానే గుర్తించి,సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయంతో ఆయా గ్రామాలలో త్రాగునీటి సమస్య రాకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో వేసవిలో త్రాగునీటి సరఫరాపై వారం రోజులలోగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించి సమర్పించాలని, మండలస్థాయి అధికారులు త్రాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులను ఆదేశించారు. జల్ జీవన్ మిషన్ ద్వారా పురోగతిలో ఉన్న 325 పనులతో పాటు, ఇంకా ప్రారంభించని 108 పనులను కూడా దశలవారీగా చేపట్టి జూన్ నెలాఖరులోగా పూర్తిచేయాలన్నారు. జిల్లాలో జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటికీ కుళాయి కనెక్షన్ అందించే కార్యక్రమంలో భాగంగా మొత్తం 4 లక్షల 74 వేల 978 గృహాలకు గాను,4 లక్షల 6 వేల 14 గృహాలకు కుళాయి కనెక్షన్ అందించడం జరిగిందని, మిగిలిన గృహాలకు కూడా నిర్దేశించిన సమయంలోగా కుళాయి కనెక్షన్లు అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ కె.భీమేశ్వరరావు, ఐటిడిఏ కె.రాములు నాయక్, ఆర్ డబ్ల్యు ఎస్, ఇరిగేషన్ ఎస్ఈ జి.త్రినాథ బాబు, పి.నాగార్జునరావు, డిపిఓ అనురాధ,ఐ సి డి ఎస్. పీడీ శారద, డిఎంహెచ్ఓ డా.మాలిని,డ్వామా పీడీ కే.వి. సుబ్బారావు, భూగర్భ జలశాఖ డిడి పి.ఎస్. విజయ కుమార్, ప్రభృతులు పాల్గొన్నారు.

## నూకాలమ్మ ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

**- ఎమ్మెల్యే బడేటి చంటి**





**ఏలూరు,మేజర్ న్యూస్ :** నూకాలమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే బడేటి చంటి ఆకాంక్షించారు. స్థానిక కొత్తపేటలో వేంచేసియున్న శ్రీ నూకాలమ్మ అమ్మవారి 45వ జాతర మహోత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల 28వ తేదీ వరకు నిర్వహించనున్న మహోత్సవాల్లో భాగంగా తొలిరోజు ఎమ్మెల్యే బడేటి చంటి అమ్మవార్ని దర్శించుకుని, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆయనకు ఆత్మీయ స్వాగతం లభించింది. అనంతరం ఎమ్మెల్యే చంటి మాట్లాడుతూ ఉత్సవ కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. తొలుత ఆలయ అర్చకులు మంత్రవాది రామకృష్ణ యోగానంద శాస్త్రి ఆధ్వర్యంలో అమ్మవారికి స్నాన కార్యక్రమంతో పాటూ పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మేళతాళాలు, డప్పు వాయిద్యాల నడుమ కలశాలు, ఘటాల ఊరేగింపును మహిళలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి ఛైర్మన్ దావాల రంగా సత్యనారాయణ, ఆలయ ఈవో మీసాల వెంకట్రావు, నాయకులు వందనాల శ్రీనివాస్, త్రిపర్ణ రాజేష్, జంపా సూర్యనారాయణ, ఉత్సవ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్, ఇతర వ్యర్థాల రీసైక్లింగ్‌కు ఔత్సాహిక వేత్తలు కృషి చేయాలి



**– జిల్లా కలెక్టర్ చదలవాడనాగరాణి**

**భీమవరం,మేజర్ న్యూస్:** కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన గురువారం జిల్లా పరిశ్రమలు,ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. తొలుత జిల్లా పరిశ్రమల శాఖ పనితీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల స్థాపన ద్వారా ఆర్థిక ప్రగతి సాధ్యమని స్పష్టం చేశారు. అలాగే స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కలల సాకారంలో భాగంగా ప్లాస్టిక్, ఇతర వ్యర్థాల రీసైక్లింగ్ పరిశ్రమల స్థాపనకు కృషి చేయాలన్నారు. వివిధ పరిశ్రమల స్థాపనకు అందిన ధరఖాస్తులను అన్ని శాఖలు నిర్ణీత గడువులోపుగా అనుమతులను మంజూరు చేయాలని సూచించారు. జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి మరింత విస్తృత పరిచేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో పారిశ్రామిక రంగాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకురావాలన్నారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన వివిధ పారిశ్రామిక విధానాల గురించి అధికారులకు అవగాహన కల్పించడంతోపాటు, విస్తృత ప్రచారం ద్వారా ప్రజలకు తెలియచేయాలని సూచించారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనతో ఎక్కువమందికి ఉపాధి అవకాశాల ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. కొత్తగా పారిశ్రామిక రంగంలోకి అడుగిడాలనుకున్న వారికి ఆర్థిక ప్రొత్సాహాన్ని అందించేలా బ్యాంకర్లతో సమన్వయం చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలు ఔత్సాహిక నూతన పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ప్రోత్సహించాలన్నారు. జిల్లా స్థాయి నుండి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు పారిశ్రామిక పెట్టుబడులు, యూనిట్ల స్థాపపై అవగాహన పెంపొందించాలన్నారు. పిఎంఈజీపి పథకం కోసం అర్హులైన లబ్ధిదారుల ఎంపిక మండలాల వారిగా నివేదికల సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు మాట్లాడుతూ పీఎంఈజిపి పథకంలో 307 మంది లబ్ధిదారులకు బ్యాంకులు రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, జిల్లా పంచాయత్ అధికారి బి.అరుణ శ్రీ జిల్లా మత్స్య శాఖ అధికారి ఆర్.వి.ఎస్.వి ప్రసాద్, ఏపీఎఫ్ సిసిఐ మేనేజింగ్ కమిటీ సభ్యులు కె.సత్యనారాయణ రాజు,జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి.శ్రీనివాసరావు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏఎస్ఎన్ ప్రసాద్, జిల్లా కార్మిక శాఖ అధికారి ఆకన లక్ష్మి, ఫ్యాక్టరీస్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఏపీపీసీబీ అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రమేష్, ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ప్లానింగ్ ఆఫీసర్ వి.సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌తో డిఎంఅండ్ హెచ్‌ఓ గీతా బాయి భేటీ

ఏలూరు,మేజర్ న్యూస్ : జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ని మర్యాదపూర్వకంగా కలిసిన డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గీతా బాయి. గురువారం జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని జిల్లాలో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గీతా బాయి మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంగా కృషి చేయాలని,ఇందుకు అనుగుణంగా తరచూ క్షేత్రస్థాయిలో పర్యటించి మెడికల్ అధికారులు, సిబ్బందిని సమాయాత్తం చేయాలన్నారు.



# దొంగతనం కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్







**కైకలూరు,మేజర్ న్యూస్,** కైకలూరు గ్రామంలోని గోల్డ్ షాప్ సెంటర్ వద్ద మహాలక్ష్మి ఫైనాన్స్ షాప్‌కు గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు వచ్చి బంగారు బ్రాస్లెట్‌ను తాకట్టు పెట్టి షాప్ ఓనర్ మేంట దీలిప్ వద్ద నుండి రూ.90వేల నగదు తీసుకొని వెళ్లిపోయారు.

అనంతరం, కార్తికేయ ఫైనాన్స్ షాప్‌లో కూడా బంగారం తాకట్టు పెట్టే ప్రయత్నం చేయగా, షాప్ ఓనర్ శివ వరప్రసాద్‌కు అనుమానం వచ్చి వారిని ప్రశ్నించగా,ఆ నిందితులు బటన్ చాకు చూపించి బెదిరించి రూ. 1లక్ష 50వేలు నగదు దోచుకుని పరారయ్యారు. ఈ ఘటనపై ఫైనాన్స్ షాప్ యజమాని మేంట దీలిప్ కుమార్ ఫిర్యాదు మేరకు, కైకలూరు టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. టౌన్ సిఐ పి.కృష్ణ ఆదేశాల మేరకు,ఎస్సై డీ.వెంకట్ కుమార్ నేతృత్వంలో పోలీసు బృందం కైకలూరు గ్రామంలోని కోరుకోల్లు రోడ్డు హిందూ స్మశాన వాటిక సమీపంలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో,ఎరుపు రంగు సుజుకి బ్రీజా కారులో అనుమానాస్పదంగా వెళ్తున్న ముగ్గురు వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నించారు. పోలీస్ సిబ్బంది వారిని వెంటనే అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టగా విషయం వెలుగులోకి వచ్చింది. నిందితులు కడియాల వెంకటేశ్వరరావు రామవరప్పాడు గ్రామం జల్దంకి మండలం నెల్లూరు జిల్లా,చౌక్కాపు మణికంత మెంటాడ గ్రామం,మండలం, విజయనగరం జిల్లా,ఉన్నం చంద్రమోహన్ కావలి గ్రామం,మండలం, నెల్లూరు జిల్లా అని పోలీసులు తెలిపారు.

– స్వాధీనం చేసుకున్న వస్తువులు

– రూ.88 వేల నకిలి నగదు,బంగారపు 4 చైన్లు నఖిలి బంగారపు 4 బ్రాస్లెట్లు 3 మొబైల్ ఫోన్లు నేరానికి ఉపయోగించిన బటన్ చాకు ఎరుపు రంగు సుజుకి బ్రీజా కారుని స్వాధీన పరుచుకున్నారు. నిందితులను న్యాయస్థానంలో ఎస్సై డీ.వెంకట్ కుమార్ హాజరు పరిచారు.

# మహిళల భద్రత కోసం శక్తి యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి





**ఏలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం మహిళలు, బాలికల సంరక్షణ కోసం ప్రత్యేకంగా రూపొందించిన శక్తి యాప్ ఉపయోగాలను ప్రజలకు తెలియజేయడం లక్ష్యంగా ఏలూరు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం. సుబ్బారావు ఆధ్వర్యంలో మహిళా పోలీస్ సిబ్బంది,శక్తి టీం సభ్యులు గురువారం ఎన్ఆర్ఐ డిగ్రీ కాలేజ్, నరసింహారావుపే లో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శక్తి యాప్ ఉపయోగాలు, అత్యవసర సమయంలో ఇది ఎలా సహాయపడుతుందో వివరించడంతో పాటు, విద్యార్థినుల ఫోన్‌లలో శక్తి యాప్ డౌన్ లోడ్ చేసి ఉపయోగించాల్సిన విధానం వివరించారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ ఎం.సుబ్బారావు మాట్లాడుతూ మహిళల భద్రత ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ఉంది అని,అత్యవసర సమయంలో శక్తి యాప్ ద్వారా పోలీస్ సహాయం నిమిషాల వ్యవధిలో అందుబాటులోకి వస్తుందని తెలియచేశారు. ప్రతి మహిళ,బాలిక ఈ శక్తి యాప్‌ను డౌన్ లోడ్ చేసుకొని భద్రత కోసం వినియోగించుకోవాలని సూచించారు.

## ఎస్సీ వర్గీకరణతో సామాజిక అసమానతలకు చరమగీతం

**– బిజెపి పట్టణ అధ్యక్షురాలు మల్లెపూడి నాగరాణి**



**నూజివీడు,మేజర్ న్యూస్ :** ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి దాని అమలుకు అసెంబ్లీ సాక్షిగా చట్టభద్దతకు చర్యలు చేపట్టినం దుకు ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వానికి, ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు డి.పురంధేశ్వరి తదితర నేతలకు బిజెపి నూజివీడు పట్టణ అధ్యక్షురాలు మల్లెపూడి నాగరాణి కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక న్యాయం లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం సూచించిన న్యాయపరమైన విధివిధానాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న విప్లవత్మాక నిర్ణయమన్నారు.సామాజిక అసమానతలను రూపుమాపే ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందటానికి సహకరించిన ఎమ్మెల్యే లకు, రాజకీయపక్షాలకు నాగరాణి ధన్యవాదాలు తెలిపారు.బిజెపి నాయకులు బోను అప్పారావు, వై ఎస్ దొరై,ఎం.రాజశేఖర్, మాటూరి రవికాంత్,మాటూరి ప్రసాద్,శివ రాజు వసుంధరదేవి, మాగంటి వాసు మాస్టారు, భావరాజు పుల్లారావు, రాజేంద్రప్రసాద్, దోసపాటి మల్లిఖార్జున జగదీష్, దద్దనాల రవికిశోర్,సి.హెచ్ సంజయ్,చిట్టమూరి భద్రం, బాణావతు క్రాంతికుమార్ షేక్ రఫీ బాబు,జుట్రూ భూపతిరావు, షేక్ బాజీమా తదితరులు కేంద్ర, రాష్ట్ర కూటమి ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు.

## 23న పెనుగొండలో శ్రీరామ జప యజ్ఞము

**పెనుగొండ,మేజర్ న్యూస్:** దేశ ధర్మముల రక్షణ కోసం, ఆలయాల పరిరక్షణ కోసం హైందవి వారి ఆధ్వర్యంలో 23వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటలకు పెనుగొండలోని శ్రీ జనార్ధన స్వామి వారి కల్యాణ మండపం నందు శ్రీరామ జప యజ్ఞము పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వహణ సమితి కన్వీనర్ చింతాకుల గోపాలకృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భువనేశ్వరి పీఠం పీఠాధిపతులు పూజ్యశ్రీ కమలా నంద భారతి స్వామీజీ, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ అనంతలక్ష్మి విచ్చేసి ప్రవచనం చేయదురు. ఈ కార్యక్రమంలో విశేషంగా ఉదయం 9 గంటలకు సామూహిక విష్ణు సహస్రనామ పారాయణ,హనుమాన్ చాలీసా పారాయణ ఏర్పాటు చేయడమైనది. సనాతన ధర్మానికి శాశ్వత సుస్థిర వైభవం కోసం దేవాలయ పరిరక్షణ ఉద్యమంలో భాగంగా నిర్వహించబడుతున్న శ్రీరామ జప యజ్ఞం పూర్ణాహుతి మహోత్సవంలో హిందూ బంధువులందరూ పాల్గొనవలసినదిగా వారు కోరారు. వివరాలకు 9494607680 నంబర్ లో సంప్రదించాలన్నారు.